# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ బుధవారం, 13 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 99 పేజీలు 08 వెల : 6/-


## బయటపడనున్న బీఆర్ఎస్, బీజేపీ చీకటి బంధం

- గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు
- ఆయనను విచారించేందుకు ఏసీబీ సిద్ధం
- 15 రోజులుగా గవర్నర్ వద్ద ఫైలు పెండింగ్
- టెస్టు ఫార్మాట్‌లో కాంగ్రెస్.. ట్వంటీ-20 ఆడాలి
- ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అడ్డా కార్యక్రమం, మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**న్యూఢిల్లీ :** "మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీ సిద్ధంగా ఉంది. 17ఏ కింద గవర్నర్ అనుమతి కోరాం. ఈ నిబంధన కింద గవర్నర్ అనుమతి ఇచ్చి తీరాలి. కానీ, 15 రోజులుగా గవర్నర్ వద్దే పెండింగ్‌లో ఉంది. రెండు రోజుల కిందట కేటీఆర్ ఢిల్లీ వచ్చారు. ఇప్పుడు గవర్నర్‌ను ఢిల్లీకి పిలిపించారని తెలుస్తోంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. గవర్నర్ అనుమతి రాకుండా.. ఈ రేస్ స్కామ్ నుంచి తప్పించుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ వచ్చారని ఆరోపించారు. దాంతో, బీజేపీ, బీఆర్ఎస్ చీకటి బంధం బయటపడుతుందన్నారు. బీజేపీ అవినీతి పార్టీ అని, దానిని అంతం చేస్తామని కేటీఆర్ అన్నారని, మరి, ఇప్పుడు వినతి పత్రాలు పట్టుకుని ఆ పార్టీ నేతలను ఎలా కలుస్తున్నారని ప్రశ్నించారు. ఢిల్లీలో సోమవారం జరిగిన 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అడ్డా' కార్యక్రమంలోనూ, అక్కడే మీడియాతోనూ రేవంత్ రెడ్డి మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ చేసిన అవినీతిపై విచారణ మొదలైందని, దానికి జవాబు చెప్పకుండా ఎదురుదాడి చేయాలని అనుకుంటున్నారని విమర్శించారు. "తెలంగాణ, ఏపీలో ఏ రెడ్డి అయినా నాకు దగ్గరో, దూరపు బంధువో అవుతాడు. సృజన్ రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడే. సృజన్ రెడ్డికి బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు ఇచ్చింది. ఆధారాలన్నీ ఉన్నాయి. ఆయన కుటుంబం దోచుకున్న విషయంపై చర్చ జరగకుండా ఉండడానికి నాపై ఆరోపణలు చేస్తున్నారు" అని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తేడా లేదని, రెండూ కవల పిల్లలేనని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా కేసీఆర్ ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణకు

మిగతా 8లో..

## రేవంత్‌ది అబద్ధాల ప్రచారం

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

**రోడ్లపై ధాన్యం కుప్పలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం**

**జగిత్యాల రోడ్ షోలో హరీశ్‌రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



మహారాష్ట్ర ఎన్నికల సభలకు వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాదయాత్రలో కొద్దిదూరం పాల్గొన్న హరీశ్‌రావు.. జగిత్యాలలో రోడ్ షోలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పండించిన పంటను కొనాలని అడుగుతున్న రైతుల వద్ద లోడును కాదు.. మహారాష్ట్రకు డబ్బుల మూటల లోడును రేవంత్ ఎత్తుతున్నాడని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై ఉన్న ధాన్యం కుప్పలు రేవంత్ పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. అంతకుముందు హరీశ్ వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. రేవంత్‌కు జ్ఞానోదయం కలిగించాలని కోరుకున్నానని చెప్పారు. రుణమాఫీ హామీ నేరవేర్చనందుకు రేవంత్.. వేములవాడ రాజన్న దగ్గరకు వచ్చి తప్పయ్యిందని వేడుకోవాలన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక అర్హత రేవంత్‌కు లేదని, అన్నింటిలో నంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ 11 నెలల్లో అన్నింటినీ కోల్పోయిందన్నారు. కాగా, అర్ధరాత్రి 300 మంది పోలీసులు లగచర్ల గ్రామస్థులను అరెస్టు చేయడం దారుణమని, వారిని వెంటనే విడుదల చేయాలని హరీశ్‌రావు 'ఎక్స్'లో డిమాండ్ చేశారు.

## అభిప్రాయాలు విన్న తర్వాతే ఫార్మాపై నిర్ణయం



- దాడి వెనక కుట్రదారులెవరో తేల్చుతాం
- అరాచకశక్తులతో అధికారులను బెదిరిస్తే ఊరుకోం
- సంక్షేమం, అభివృద్ధిని అడ్డుకుంటే ఉపేక్షించం
- జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల గ్రామంలో కలెక్టర్‌పై జరిగిన దాడిని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఖండించారు. ఆ దమనకాండకు కుట్రదారులెవరో సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు, ప్రజల అభిప్రాయాలు విన్న తర్వాత ఫార్మా పరిశ్రమపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రౌడీయిజం, గుండాయిజంతో ఎవరైనా ప్రభుత్వ అధికారులను బెదిరిస్తే సహించబోమని హెచ్చరించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటే తాము ఉపేక్షించేది లేదని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని తెలిపారు. ఈ దాడి చేసేందుకు 10 రోజుల ముందు నుంచి ఎవరు ఎలా ప్లాన్ చేశారో త్వరలో బయట పెడుతామని చెప్పారు. కలెక్టర్ చొరవ తీసుకుని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు లగచర్లకు వెళ్లారని ఈ సందర్భంగా వివరించారు. అయితే పథకం ప్రకారం కొందరు అమాయక రైతులను రెచ్చగొట్టి ఈ దాడి చేయించారని ఆరోపించారు. ఇప్పటికే ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టిందని గుర్తు చేశారు. ఈ అమాన ుష కాండకు పాల్పడిన కుట్రదారులెవరో విచారణ చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామిక స్ఫూర్తితో ముందుకు వెళ్తుందని చెప్పారు. కానీ అధికారం పోయిందనే ఆక్రోశంతో తమ ప్రభుత్వం మంచి పని చేస్తున్నా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యవహారశైలిని ఈ సందర్భంగా ఆయన తప్పుపట్టారు. రాష్ట్రాభివృద్ధి కోసం తాము వేసే ప్రతి అడుగులో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నా రంటూ ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేద్దామంటే,

మిగతా 8లో..

## ఏ విచారణకైనా నేను సిద్ధం

**అమృత్ స్కీంపై ఫిర్యాదు మొదటి ఎపిసోడ్ మాత్రమే**

**త్వరలో వివిధ స్కాంలపై ధారావాహికలుంటాయి**

**మాజీ మంత్రి కేటీఆర్**

**న్యూఢిల్లీ :** ఏ విచారణకైనా, ఏ ఏజెన్సీలు పంపినా తాను సిద్ధంగా ఉన్నానని, ఏం చేస్తరో చేసుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అమృత్ స్కీంలో జరిగిన అవినీతిపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసి కంప్లైట్ చేసినట్టు చెప్పారు. తన ఢిల్లీ పర్యటనపై కాంగ్రెస్ నేతల్లో దడ మొదలైందన్నారు. అయితే ఇది మొదటి ఎపిసోడ్ మాత్రమేననీ, సివిల్ సప్లైస్ స్కాం, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్కాం వంటి ధారావాహికలు ముమ్ముందు ఉంటాయని తెలిపారు. తనను ప్రశ్నించే ముందు మంత్రి పొంగులేటి నివాసంపై ఈడీ దాడుల అప్ డేట్ ఏంటో చెప్పాలన్నారు. ఈ దాడుల నుంచి బయటపడేందుకు కోహినూర్ హొటళ్లలో మంత్రి పొంగులేటి, అదానీ కాళ్లు పట్టుకున్నది వాస్తవాం కాదా? అని ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కేసులో త్వరలో సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి పదవులు ఊడతాయని హెచ్చరించారు. కాంగ్రెస్ అవినీతిని దేశ ప్రజల ముందు పెట్టేందుకు బరాబర్ ఢిల్లీ పర్యటనలు చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం నాడిక్కడ బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "సీఎం రేవంత్ తన బావ మరిది సృజన్ కు అమృతం పంచి, కొడంగల్ వాసులకు విషం పంచుతున్నారు. కేవలం రెండు కోట్ల లాభాల్లో ఉన్న అర్హత లేని సృజన్ రెడ్డికి రూ. 1,137 వేల కోట్ల టెండర్లు కట్టబెట్టారు. సీఎం బావమరిది కాబట్టి, ఆర్టీఐ ద్వారా అడిగినా.. ఎక్కడా సమాచారం లేకుండ చేశారు. అల్లుడి ఫార్మా కంపెనీ కోసం రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రజలను బలిపెట్టి భూములు లాక్కుంటున్నారు. అందుకే కొడంగల్ ప్రజలు తిరుగుబాటు చేస్తున్నరు. దీంతో పోలీస్ రక్షణ లేకుండా కొడంగల్ పోయే పరిస్థితి లేదు. కలెక్టర్‌ను కొట్టే పరిస్థితి ఉమ్మడి ఏపీలోనూ ఎప్పుడు జరగలేదు" అని అన్నారు. తెలంగాణలో ఓటమితో ప్రస్తుతం మహారాష్ట్రలో జరుగుతోన్న ఎన్నికల్లో బరి నుంచి తప్పుకున్నట్టు చెప్పారు. తిరిగి తెలంగాణలో పున: వైభవం సాధించాకా, దేశ వ్యాప్తంగా ముందు కెళ్తామన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపి, కాంగ్రెస్‌కు ఓటేయొద్దనీ, ప్రాంతీయ పార్టీలకు మద్దతివ్వాలని మరాఠాలకు సూచించారు. ఎన్నికల వేళ తెలంగాణ నుంచి మహారాష్ట్రకు పైసలు పారుతున్నాయనీ, సరిహద్దుల్లో మరిన్ని చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. "కేసీఆర్ నామస్మరణ చేయకుండా రేవంత్ రెడ్డికి ఒక్క పూట కూడా గడవదు. కేసీఆర్‌ను ప్రజలు నిజంగానే మర్చిపోతే నీకెందుకు బాధ? తెలంగాణ లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. మహారాష్ట్ర ఎన్నికల్లో అబద్ధపు ప్రకటనలకు మాత్రం ప్రజాధనం ఖర్చు చేశారు" అని అన్నారు. కులగణననకు తాము వ్యతిరేకం కాదనీ, కానీ వ్యక్తిగత సమాచారం సేకరిస్తోన్న విధానాన్ని తప్పుబడుతున్నట్టు కేటీఆర్ చెప్పారు. ప్రయివేట్ వ్యక్తులను ఎన్యూమరేటర్లుగా పెట్టి సమాచారం సేకరిస్తే.. భద్రత ఎలా ఉంటుందని ప్రశ్నించారు. దీన్ని 'మాన్యువల్ పెగాసస్'గా ఆయన అభివర్ణించారు. కులగణనపై ప్రజలందరిలోనూ ఒక ఆందోళన ఉన్నదనీ, ఈ సమాచారం తెలుసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కత్తిరిస్తారని భయపడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజరు రక్షణ కవచంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్‌పై విమర్శలు చేస్తే ముందు సంజరునే రిప్లై ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలున్నా ఒక్కరూ కాంగ్రెస్‌ను విమర్శించే సాహసం



చేయటం లేదన్నారు. తెలంగాణలో ఆర్ ఆర్ (రాహుల్-రేవంత్) ట్యాక్స్ నడుస్తోందని స్వయానా ప్రధాన మంత్రే విమర్శిస్తున్నారని కేటీఆర్ అన్నారు. మరి ఆ మాటల్లో నిజముంటే.. ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. అమృత్ స్కీం అవినీతిపై తామిచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇది బీజేపిక లిట్మస్ టెస్ట్ అని చెప్పారు. ఈ పరీక్షలో కాంగ్రెస్ సర్కార్ నిర్ధోషి అని తెలితే, ఆ విషయాన్ని మోడీయే దేశ ప్రజలకు చెప్పాలన్నారు. "గొర్రెల్లాగా ఎమ్మెల్యేలను కొంటున్నారని ఖర్గే అంటున్నారు. దేశంలో అతి పెద్ద గొర్రెల మండీ ఏదైనా ఉందంటే అది తెలంగాణయే. ఇక్కడ జరుగుతున్న ఎమ్మెల్యేల కొనుగోళ్లు వచ్చి ఖర్గే చూడాలి. హర్యానాలో మొదలుపెట్టింది ఇందిరా గాంధీ. దాన్ని ఇంకా కాంగ్రెస్ కొనసాగిస్తోంది" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ సర్కార్.. చేపట్టబోయేది వైఫల్యాల వార్సికోత్సవాలని అన్నారు.

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 14 మంది పాలస్తీనియన్ల మృతి

**డెయిర్ అల్ బలా (గాజా స్ట్రిప్):** గాజాపై ఇజ్రాయెల్ జరిపిన రెండు వేర్వేరు దాడుల్లో 14 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు పిల్లలు, ఒక మహిళ ఉన్నారు. సోమవారం రాత్రి దాటాక జరిపిన దాడిలో 11 మంది చనిపోగా, మంగళవారం దాడిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం రాత్రి మువాసీలో తాత్కాలిక ఫలహారశాలపై దాడి జరిగింది. మానవతా జోన్‌గా ప్రకటించిన ప్రాంతం లోనే ఈ దాడి జరగడం గమనార్హం. జోన్‌ను విస్తరిస్తున్నామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించిన కొన్ని గంటల్లోనే దాడులు జరిగాయి. నిర్వాసితులైన పాలస్తీనియన్లు మువాసీ శిబిరాల్లోనే తలదాచు కొంటున్నారు. మంగళవారం సెంట్రల్ గాజా లోని అర్బన్ నసీరత్ శరణార్థుల శిబిరంపై జరిగిన దాడిలో ఒక మహిళతో సహా ముగ్గురు మృతి చెందారని అల్ అవ్దా ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. మరో 11 మంది గాయపడ్డారు. గాజాలో మానవతా సాయం ఎక్కువగా అందడానికి ఇజ్రాయెల్‌కు అమెరికా ఈ వారం గడువు విధించింది. లేకుంటే నిధులపై ఆంక్షలు తప్పవని హెచ్చరించింది. అయినాసరే అమెరికా డిమాండ్లను నెరవేర్చడంలో ఇజ్రాయెల్ విఫలమైందని ఎనిమిది అంతర్జాతీయ సహాయ సంస్థల గ్రూపు మంగళవారం తన నివేదికలో పేర్కొంది. రెండు దాడులపై ఇజ్రాయెల్ స్పందించలేదు.



TIMES OF VARTHA (13-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/13/2024 6:14 AM Page 2



## ప్రతీ ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర సర్వే



### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ/రెంజల్

జిల్లా వ్యాప్తంగా ప్రతి నివాస ప్రాంతంలోనూ ఏ ఒక్క ఇల్లూ మినహాయించబడకుండా ఇంటింటి సమగ్ర సర్వేను పూర్తి జాగురకతతో పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే కోసం హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ సందర్భంగా ఇళ్లకు అతికించిన స్టిక్కర్లపై నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వే ఫారంలోని ప్రశ్నావళి ప్రకారం నిర్ణీత నమూనాలో సమాచారాన్ని సేకరిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేశారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా..? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా..? అని ఆరా తీశారు. ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్ లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని అన్నారు. ప్రతీ ఎన్యూమరేటర్ రోజుకు సగటున కనీసం 15 ఇళ్లను సందర్శిస్తూ సర్వే ప్రక్రియ ను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ, సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట రెంజల్ తహసీల్దార్ శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ కలెక్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### టీఎన్జీవో జిల్లా సంఘం అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పై జరిగిన దాడిని నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. దీనికి నిరసనగా టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ఆదేశానుసారం నూతన జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన జిల్లా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి, విధులకు హాజరై నిరసన వ్యక్తపరిచారు. అనంతరం టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్ మాట్లాడుతూ... దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని, జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ పై జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్క రించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుంది అంతే కానీ చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికా రులు, ఉద్యోగుల మీద దాడులు చేయడం హేయమైన చర్యగా టీఎన్జీవోస్ జిల్లా సంఘం తీవ్రం గా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణరెడ్డి, కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, మచ్చుకురి సతీష్, సలహాదారులు ఆకుల ప్రసాద్, కోశాధికారి దినేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు కే. పీ. సునీత, సంజీవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్ రెడ్డి, విశాల్ రెడ్డి, టీఎన్జీవో నాయకులు నిరసన తెలిపారు.

## శరణమయ్యో... శరణమయ్యప్ప

### ఆడియో విడుదల చేసిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



అయ్యప్ప భక్తుల కోసం రూపొందించి తయారుచేసిన అయ్యప్ప భక్తి పాటలు ఆడియోను నిజా మాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా విడుదల చేశారు. కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలలు ధరించి 41 రోజులు అయ్యప్ప నామస్మరణంలో లీనమై ఉ ౦డే భక్తుల కోసం స్వాములు పాడుకునే విధంగా వింటే వినసొంపుగా ఉండేలా పాట రాసిన రాంపూర్ సాయి రచనలో వీడియో ఆల్బమ్ ద్వారా అయ్యప్ప పాటను రూపొందించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాట చాలా అద్భుతంగా ఉందని ప్రశంసిస్తూ ఇలాంటి పాటలు మరెన్నో రచించి భక్తులకు అందించాలని రచయిత రాంపూర్ సాయిని, పాట పాడిన సింగర్ అనికను అభినందించారు. రాంపూర్ సాయి సాంగ్స్ ఛానల్ ను సబ్స్క్రైబ్ లైక్, కామెంట్, పాటను షేర్ చేయాలని ప్రజలకు భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, రాఘవేంద్ర, సాయి వర్ధన్, చిరంజీవి, కాసుల సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## బేలాల్ చెరువులో చేపపిల్లల విడుదల..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణ శివారులోని బేలాల్ చెరువులో మంగళవారం మత్స్యకార సంఘం ఆధ్వర్యం లో చేప పిల్లలు విడుదల చేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకంలో ఉచితంగా బంగారు తీగ, రాహు, బొచ్చే చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధన్ బేలాల్ చెరువులో 1లక్ష 99వేల 5వందల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. మత్స్యకారులు చెరువులలో వదిలిన చేప పిల్లలకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే మత్స్యశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.నాణ్యమైన 80ఎమ్ఎమ్, 100ఎమ్ఎమ్ పెద్ద చేప పిల్లల ను వదిలారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఈవో కృష్ణ వేణి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా,కౌన్సిలర్ శరత్ రెడ్డి,నాయకులు దాము, మత్స్య పరిశ్రమ సహకార సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తిగత వివరాలు సేకరించాల్సిన అవసరం లేదు..

## కాంగ్రెస్ చేసేవి విజయోత్సవాలు కావు.. రాక్షసొత్సవాలు

### అర్బన్ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

## కుల గణనకు మేము వ్యతిరేకం కాదు..



కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న కుల గణనకు భారతీయ జనతా పార్టీ ఏమాత్రం వ్యతిరేకం కాదు కానీ అం దులో పొందుపరిచిన సుమారు 76 అంశాలకు సంబంధిం చిన వ్యక్తిగత వివరాలు సేకరించాల్సిన అవసరం లేదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంలో వారు చేసుకునేది విజయోత్సవాలు కాదు రాక్షస ఉత్సవాలు అని నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన కమిషన్లకు కసరత్తులు చేయడానికి, లూటి చేయడానికే సరిపోయిందని, కాంగ్రెస్ ప్రజాపాలన పేరుతో స్వీకరించిన దరఖాస్తులు మూసిలో ముంచారా..? ఆరు గ్యారంటీలు గంగలో కలిపారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 26 రోజుల విజయోత్సవాలకు అర్థం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ సమాజం మొత్తం కాంగ్రెస్ ఏడాది పాలన చూసి అసహ్యించుకుంటున్నారని, 6 నెలలకే కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకం కోల్పోయి 8 పార్లమెంట్ స్థానాలలో బిజెపిని గెలిపి ౦చడం జరిగిందన్నారు. ఈ రోజు ఏ మొఖం పెట్టుకొని ఉత్స వాలు అని వస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఏడాది పాలన మొత్తం కమిషన్లకు కసరత్తులు చేయడం, ఉ న్నది లూటి చేయడానికే సరిపోయిందని అన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల పాలన తెలంగాణాలో ఏడాది పాలన దోచుకోవడంలో బ్రిటిషోన్ని మించిపోయిందని ఏద్దేవా చేసారు. వంద రోజుల్లో అమలు చేస్తానన్నా ఆరు గ్యారంటీలకు ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేసిన దిక్కు లేదన్నారు. విజయోత్సవాలు అనడానికి సిగ్గు ఉ ౦దా అని కాంగ్రెస్ మంత్రులను ప్రశ్నించారు. రైతన్నలకు రుణమాఫీ కాకా పండించిన పంటలు కల్లాలలో ఉండి అకాల వర్షానికి నష్టపోయి రైతు కన్నీళ్లు పెడుతుంటే కాంగ్రెస్ కు విజయోత్సవాలా..? ఏది మీ రైతు రాబోసా? ఎక్కడ మీ పంట బోనస్? అని నిలదీశారు. కాంగ్రెస్ చేసేవి విజయోత్సవాలు కావు రాక్షసోత్సవాలు అన్నారు. యావత్ తెలంగాణ సమాజం మీరు చేసే వికృత చేష్టలకు సిగ్గుపడుతుందని ఏ వర్గం ప్రజలు మీతో సంబరాలు చేసుకోవాలో రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద మా ఆడబిడ్డలకు 2500 ఇచ్చినవ్ అని సంబరాలు చేసుకోవాలా? చేయూత కింద మా అవ్వ, తాతలకు పెన్షన్ 4వేలకు పెంచినవ్ అని ఉ త్సవాలు చేసుకోవాలా? ఇళ్ళు లేని గరిబోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిచ్చినవ్ అని సంబరాలు చేస్తున్నారా? యువ వికాసం పథకం కింద విద్యార్థులకు విద్య భరోసా 5లక్షలు ఇచ్చినవ్ అని సంబరాలు చేసుకోవాలా? నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4వేలు ఇస్తున్నావని సంబరాలు చేయాలా..? చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇచ్చినవ్ అని ఉ త్సవం చేయమంటావా..? పెళ్ళైన మా ఆడబిడ్డలకు తులం బంగారం ఇచ్చినవ్ అని ఉత్సవ పండగలు చేయాలా? అను ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ నాయకులకు ఉత్సవాలు చేయడానికి సిగ్గుండాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఇచ్చిన గ్యారంటీలను, హామీలను డైవర్ట్ చేసే ప్రయత్నం చేద్దాం అనుకున్నారు కాని ప్రజలు ఇచ్చిన గ్యారంటీలు, హామీలు ఏమైనాయి అని అధికారాలను ప్రశ్నిస్తున్న పరిస్థితి మనం చూస్తున్నాం అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వలేదు మా భూమి వివరాలు ఎందుకు చెప్పాలి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులు మూసిలో ముంచారా...! ఆరు గ్యారంటీలను గంగలో కలిపారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేస్తూ... ప్రజల ఆస్తుల వివరాలు, వారి జీతబత్యాల వివరాలు తెలుసుకునే ముందు దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకుల ఆస్తుల పై, జీతాబత్యాల శ్వేతపత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. సర్వేకు బిజెపి వ్యతిరేకం కాదని ఇంటింటికి వెళ్లి రుణమాఫీ కాని రైతులు ఎందరు ఉన్నారో, రైతు భరోసా, పంట భీమా వర్తించక ఎందరు రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారో తెలుసుకోని వాళ్లకు న్యాయం చేయలన్నారు. వచ్చిన తెలంగాణలో పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు రాక ఎందరు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారో తెలుసుకోని వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తెలంగాణలో ఇప్పటికి గూడు లేక గోసటిల్లుతున్న గరిబోళ్ళని గుర్తించి వారికీ నిలువ నీడనివ్వండన్నారు. ఇప్పటికి రేషన్ కార్డు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని, పెన్షన్ రాని అవ్వ, తాతలు ఉన్నారని వారికీ మీరు తక్షణమే న్యాయం చేయలని డిమాండ్ చేసారు. అంతే కాని కులగణన పేరుతో, కుటుంబ సర్వే పేరుతో, మి సోనియామ్మ జన్మదినం పేరుతో కాలయాపన చేస్తే మేము చూస్తూ ఊరుకోమని, మీరు ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేసేవరకు విడిచిపెట్టేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉ పాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బిజెపి కార్పొరేటర్ మాస్టర్ శంకర్, బిజెపి నాయకులు, ఇల్లందుల ప్రభాకర్, ఇప్పకాయల కిషోర్, ఆనంద్ బట్టికిరి, భాస్కర్ శివ నూరి, మఠం పవన్, పవన్ ముందడ, మారవార్ కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ/రెంజల్

జిల్లాలో పెద్ద ఎత్తున వరి ధాన్యం దిగుబడులు చేతికందుతున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. రెంజల్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ కేంద్రానికి రైతులు తరలించిన ధాన్యం నిల్వలను, వాటి నాణ్యతను పరిశీలించారు. మాయిశ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సన్నరకం ధాన్యం సేకరిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేశారు, ఇంకా ఎంత పరిమాణంలో ధాన్యం కేంద్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులను ప్రశ్నించారు. గత సంవత్సరం రబీ, ఖరీఫ్ సీజన్లలో కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించిన ధాన్యం నిల్వల వివరాల గురించి ఆరా తీశారు. ఈసారి ముందస్తుగా కోతలు పూర్తయిన రైతులు పచ్చి ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాలుకు సుమారు రూ. 2200 ధర చొప్పున విక్రయించుకున్నారని, కొంత ఆలస్యంగా పంట కోతలు జరిపిన రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెస్తున్నారని, గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం కొంత తక్కువ పరిమాణంలో ధాన్యం వస్తోందని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గోనె సంచుల కొరత, రవాణాపరమైన ఇబ్బందులు వంటివి ఏమీ లేవని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటదివెంట ధాన్యం కొనుగోళ్లు జరపాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీ.డీ సాయాగౌడ్, ఐకెపి డీపీఎం సాయిలు, తహసీల్దార్ శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సీఎం ఇప్పుడెందుకు స్పందించడం లేదు...?

### ప్రభుత్వానికి ప్రశ్నించిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇక్కడి సమస్యలు తెలుసుకునేందుకు గోడదూకి వెళ్లిన రేవంత్ రెడ్డి తాజా పరిస్థితుల్లో అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు స్పందించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా పాలన చేస్తుంది అని చెబుతున్న ఈ పాలనలో ప్రస్తుతం ఉ న్న పరిస్థితుల్లో దగా పాలన కొనసాగుతుందని అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ అన్నారు. ఈ సందర్భంగా బాసర ట్రిబుల్ ఐటీ లో జరిగిన అమ్మాయి ఆత్మహత్యకు గల కారణాలు తెలపాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు ట్రిబుల్ ఐటీ కి వెళ్లిన సందర్భంలో అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది పురుష పదజాలంతో తిడుతూ ఏబీవీపీ నాయకులపై భౌతిక దాడి చేయడాన్ని, ఆ దాడిలో ఏబీవీపీ నాయకుడు సాయి కుమార్ కు తీవ్ర గాయాల య్యాయన్నారు. దీనిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద రాష్ట్ర నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఝాన్సీ మాట్లాడుతూ బాసర ట్రిబుల్ ఐటీ లో తరచూ ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని ఈ నేపథ్యంలో తాజాగా స్వాతి ప్రియ అనే సెకండ్ ఇయర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడం వెనుక ఎన్నో సందేహాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు. దీనిపై ఏబీవీపీ నాయకులు కార్యకర్తలు కలిసి సమగ్ర విచారణ జరిపించి ఆత్మహత్యకు గల కారణాలను వెలికితీయడంతో పాటు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అక్కడికి వెళ్లిన క్రమంలో వారిపై దాడి చేయడం హేయమైనా చర్యగా భావిస్తున్నామన్నారు. ప్రజా పాలన అని చెబుతున్న రేవంత్ సర్కార్ దగా పాలన కొనసాగిస్తుంది అనేందుకు ఇదొక నిదర్శనం అని ఆరోపించారు. ఆడబిడ్డలకు రక్షణ కల్పిస్తామన్న హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా గత బిఆర్ఎస్ పాలనలో గతంలో జరిగిన సంఘటనలో గోడ దూకి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు అధికారంలో ఉండి దీని పట్ల స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. దీనిపై శర్మ విచారణ జరిపించి బాధితులైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అయితే సాయి కుమార్ చికిత్స నిమిత్తం బైంసా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. సాయికుమార్ సీరియస్ ఉండటంతో అతనిని నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించారన్నారు. కాగా సాయి కుమార్ ను పూర్వ రాష్ట్ర అధ్యక్షులు రెంజర్ల నరేష్, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్, సురేందర్ రెడ్డి, ఏబీవీపీ పూర్వ నాయకులు స్వామి యాదవ్, నల్ల నవీన్, పిల్లి శ్రీకాంత్ తదితరులు పరామర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా సుమారు అరగంట సేపు ఎన్టీఆర్ చౌరస్తాలో రాస్తా రోకో చేశారు. ఇందులో కాకతీయ జూనియర్ కాలేజ్ నుంచి సుమారు మూడు బస్సులలో విద్యార్థులు ఈ ధర్నా, నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## కన్నుల పండుగగా లక్ష దీపోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ క్రీడా మైదానంలో సోమవారం లక్ష దీపోత్సవ సహిత లక్ష పుష్పార్చన వేడుకలు కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆయన సతీమణి రమ దంపతులు, కుమార్తె వర్షలు హాజరై, పూజా కార్యక్రమంలో పాలు పంచుకు న్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ చారి హిందూ ధర్మానికి సంబంధించి ప్రవచనాలు చేశారు. దీపోత్సవం వేడుకల్లో భాగంగా నిర్వహించిన చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మాజీ చైర్ పర్సన్ స్వరూప, రమేష్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కృషి

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి తెలిపారు. నియోజకవర్గంలోని తాండూరు మండలం బోయపల్లి గ్రామంలోని పెద్ద చెరువులో సోమవారం ఆయన అధికారులతో కలిసి 9వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియో జకవర్గంలోని అన్ని గ్రామాలలో చేప పిల్లల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉ ౦దని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
13-11-2024



# అందరికీ సముచిత న్యాయం కల్పించే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**పది నెలల కాలంలో 50వేల ఉద్యోగాలు వర్తి చేశాం**

**ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పించే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబీర్ అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల రంగంలో పాల్గొని ప్రచారం నిర్వహించి ధర్మాబాద్ లో జరిగిన సభలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్, ఏఐసీసీ మైనారిటీ సెల్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి నాందేడ్ ఎంపీ అభ్యర్థి రవీంద్ర వసంత్ రావు చవాన్, నైగావ్ ఎమ్మెల్యే అభ్యర్థి మినల్ నిరంజన్ పాటిల్ తో కలిసి షబీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ పని స్పష్టం చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అసత్య ప్రచారం చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం గ్యారెంటీలను పేదలకు అందజేస్తున్నాం అనే నిజాలు చెప్పడానికి ఇక్కడికి వచ్చాం అని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ఎవరికైనా వివరాలు కావాలంటే ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలోనే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అదేవిధంగా మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదాపు 50 లక్షల మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతున్నట్లు వెల్లడించారు. మహారాష్ట్రలో సైతం గెలిపించాలని కోరుతూ గ్యారెంటీ అమలు బాధ్యత రాహుల్ గాంధీ తీసుకుంటారన్నారు. దేశంలో అత్యధికంగా మహారాష్ట్రలోనే ఎక్కువ అన్నదాతల ఆత్మహత్యలు జరిగాయన్నారు. కేంద్ర, మహా రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచిపోయాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. నల్లచట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని ప్రధాని మోదీ భావించారని ఫైర్ అయ్యారు. మహాత్మా జ్యోతిరావు పూలే, బాలగాంగధర్ తిలక్, సావిత్రిబాయి పూలే, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, శివాజీ వంటి ఎందరో మహానుభావులు ప్రజల్లో చైతన్యం నింపారని గుర్తు చేశారు. అటువంటి మహా ప్రజలను మోదీ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రానికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులను మోదీ గుజరాత్‌కు తరలించుకొని పోయారని ఆరోపించారు.

# గాంధేయవాది సాహిత్యజీవి మేకా రామస్వామి

**నివాళులర్పించిన హరిదా రచయితల సంఘం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



గాంధీజీ ఆలోచనలతో సాహిత్య సేవకుడిగా, సాహిత్య సృజన కారునిగా మేకా రామస్వామి నిజామాబాద్ జిల్లా చరిత్రలో ప్రముఖ స్థానం సంపాదించుకున్నాడని హరిదా రచయితల సం ఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. మంగళవారం నాడు ఆర్య సమాజ్ లో సంఘం ఆధ్వర్యంలో జరిగిన మేక రామస్వామి సంస్మరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాహిత్య కార్యక్రమాల నిర్వహణలో ఆయన ముద్ర ఆదర్శనీయమని ఆయన అన్నారు. గాంధీ ఆలోచనలే సమాజానికి దిక్సూచి అని ఆయన తన జీవన విధానం ద్వారా నిరూపించాడని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం అధ్యక్షుడు తిరుమల శ్రీనివాస్ ఆర్య మాట్లాడుతూ శాంతి సభ భావన లక్ష్యాలుగా ఆయన రచనలు చేశారని నివాళి అర్పించారు. ఇందూర్ యువత అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరు సాయి బాబు మాట్లాడుతూ క్లాసిక్ సినిమా క్లబ్ ద్వారా ఆణిముత్యాల వంటి సినిమాలను ఈనాటి తరాని కి అందించిన ఘనత ఆయనది అని అన్నారు. ప్రముఖ కవి దారం గంగాధర్ మాట్లాడుతూ ఇందూరు భారతి సంస్థను ఉజ్వలంగా తీర్చిదిద్దిన వ్యక్తి మేక రామస్వామి అని కొనియాడా. ప్రముఖ కవి తొగర్ల సురేష్ మాట్లాడుతూ సాహిత్య బాటసారిగా అందరి హృదయాలను గెలుచుకున్న వ్యక్తి మేకా రామస్వామి అని నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ అధ్యక్షుడు కరిపే సూర్యప్రకాష్ భార్య, వేద మిత్ర ఆర్య, శ్రవణ్ కుమార్ ఆర్య, కందకుర్తి యాదవరావు, రాస మల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ టోర్నీ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల హాకీ టోర్నీ ప్రారంభమైంది. ఈ టోర్నీకి దాస్ నగర్ లోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ వేదిక అయింది. తెలంగాణ రాష్ట్రంలోని పాత పది జిల్లాల జట్లు ఈ టోర్నీలో ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈనెల 12, 13 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నీలో భాగంగా మొదటి రోజు కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణ కార్యదర్శి హీరోలాల్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్లను ప్రారంభించారు. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన ఈ మ్యాచ్లలో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి మొత్తం 14 మ్యాచులు పూర్తయ్యాయి. కొనసాగింపు మ్యాచ్ లలో భాగంగా బుధవారం ఉదయం 7 గంటల నుంచి మిగిలిన 6 లీగ్ మ్యాచ్లను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా లీగ్ మ్యాచ్లను పూర్తి చేసిన అనంతరం మిగతా కొనసాగింపు మ్యాచ్లను నిర్వహించనున్నారు. నిజామాబాద్ జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్లో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు టి. విద్యాసాగర్ రెడ్డి, బద్దం గోపిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పందిరి స్వామి కుమార్, మోహన్, సడక్ నగేష్, స్వప్న, భారతి, అనురాధ, కవిత, నీలగిరి శ్రీనివాస్, సురేందర్, అమర్ వీర్ రెడ్డి, అప్పారావు, ప్రవీణ్ కుమార్, అనిత, మౌనిక, శ్రీకాంత్, అజ్మత్ ఖాన్, చౌహాన్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమం ముగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



గాలికుంటు నివారణటికాల కార్యక్రమం మాక్లూర్ మండలంలో మంగలవారం తో ముగిసిందని, మండల పశువైద్య డాక్టర్లు తెలిపారు.చివరిరోజు సందర్భముగా మాక్లూర్ మండల ధర్మోరా,మాందాపూర్ గ్రామాలలో పశువులకు, పశు వైద్య, పశువర్ధక శాఖ ఆధ్వర్యములో పశువైద్య డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, ఉమామసాహెర్,గాలికుంటు నివారణటీకాలు వేశారు. మండలం అన్ని గ్రామాలలో 2344 ఆవులకు 8638 గేదలు మొత్తం 10982 పశువులకు 15 -10 -2024 నుండి 12- 11బి 2024 వరకు వేషామని పశువైద్యం డాక్టలు తెలిపారు.ప్రతి సంవత్సరం ఈ టికాలను పశువులకు వేయించడమువలన, పునారోత్పత్తి తగ్గకుండా ఉంటుందని, పశువులు కలిగిన యజమానులకు తెలియజేశారు.కార్యక్రంలో వీరితోపాటు టి. వినిత వియల్ఒ.ఆర్. కల్యాణి జెవిఒ,అహ్మద్ పాషా వి.ఎ,ఆఫీస్ సబార్నేట్స్ గంగాధర్, మహేశ్వరీ.శ్యామల పుష్ప, లక్ష్మి,గోపాలామిత్ర బేగ్, సలీమ్,సుదీర్,పాడిరైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటి విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యపై విచారణ జరిపించాలి

**పిడిఎస్‌యూ, పి.వై.ఎల్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బాసర త్రిబుల్ ఐటీలో పియుసి రెండవ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ ఆత్మహత్యపై సిబిఐ విచారణ జరిపించాలని పి.డి.ఎస్. యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో పి.డి.ఎస్.యూ, పి వై ఎల్ ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ యూనివర్సిటీలో లేని ఆత్మహత్యలు ఒక్క త్రిబుల్ ఐటీ లోనే ఎందుకు జరుగుతున్నాయని, గత కొన్ని నెలల క్రితం అరవింద్, శిరీష, బబ్లూ, దీపిక అనే విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ప్రతి విద్యా సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలను ప్రభుత్వం బయట పెట్టకుండా, ప్రతి ఆత్మహత్యకు వ్యక్తిగత కారణాలను జోడించి చూపిస్తున్నారని, విద్యార్థులతో మాట్లాడనివ్వకుండా క్యాంపస్ లో విద్యార్థి సంఘాలను అనుమతించడం లేదని ఆయన చెప్పారు. విద్యార్థుల ఆత్మహత్యల కారణాలు తెలుసుకోవడానికి గత సంవత్సరం రేవంత్ రెడ్డి గోడ దుకి లోపలికి పోయారని, వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలపై సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ, పి.వై.ఎల్ నాయకులు గౌంట్యల రమేష్, దేవిక, భాస్కర్, నిఖిల్, రాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని విడాలి

**సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని విడాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలను కల్పించడంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఏమాత్రం చిత్తశుద్ధిగా ప్రయత్నం చేయకపోవడంతో పేదరికం దారిద్రం మరింత పెరుగుతుందన్నారు. వీటికి తోడు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ ధరలను అదుపు చేయటంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా ప్రయత్నించకుండా పెట్టుబడు దారులకు కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చే పద్ధతుల్లో ఆలోచించటం మూలంగా ప్రజా సమస్యలు పెరుగుతున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను అమలు జరపటంలో వైఫల్యం చెందిందని ప్రధానంగా రైతులకు ఇచ్చిన రైతు భరోసాను అమలు జరపటం లేదని, రైతు రుణమాఫీ అందరికీ ఇంకా జరగలేదని, మహిళలకు 2500 రూపాయల హామీ మాటే లేదని, 4000 రూపాయలకు పెంచుతామన్న హామీని ఊసేత్తడం లేదని, నిరుద్యోగ భృతి కానీ జాబ్ క్యాలెండర్ అమలు కానీ అమలు జరపకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. వీటికి తోడు కార్మికులకు కనీస వేతనాలను అమలు జరపటం లేదని ఆయన అన్నారు. వీటిని ప్రశ్నించిన వారి పైన కేంద్ర ప్రభుత్వం జాతి విద్రోహులుగా చిత్రీకరించి మతవైశ్యమ్యాల ద్వారా ప్రజల సమస్యలను పక్కదో పట్టిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతర పార్టీల పైన నేపాల్ మోపుతున్నారని, ఈ విధానాలు విడనాడకపోతే ప్రజలు ఉద్యమాల్లోకి వచ్చి తమ పోరాటాన్ని కొనసాగించాల్సి వస్తుందని సూచించారు. అందుకు ఈ ప్రభుత్వాలే బాధ్యత వహించే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నన్నేసాబ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న తీరును మార్చుకోవాలి

**18న చలో ఆర్మూర్ జయప్రదం చేయండి**

**తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులకు విధుల్లోకి తీసుకోవాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కార్మికులపై కక్ష సాధింపు చర్యలను పాల్పడుతున్న ఆర్మూర్ బాలికల పాఠశాల హెచ్ ఎమ్ వనజ రెడ్డి తీరును మానుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. సిఐటి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై డిఈఓ సానుకూలంగా స్పందించారని నాయకురాలు నూర్జహాన్ తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాల నందు గత 14 సంవత్సరాల నుండి నిధులు నిర్వహిస్తున్న ఎండిఎం కార్మికులను తొలగించడం సరియైన విధానం కాదని, చిన్న కారణంతో బియ్యంలో పురుగులు వచ్చాయని దాన్ని సాకు చేసుకుని తొలగించడం, ప్రభుత్వం మంచి బియ్యాన్ని ఇవ్వకుండా పాత స్టాకు ఇచ్చి పురుగులు తీసివేసి పెట్టాలని చెప్పడం, అందులో అనుకోకుండా కొన్ని పురుగులు రావడం అది మరోసారి రిపీట్ కాకుండా చూసుకోవాలి అని చెప్పాల్సిన ప్రధానోపాధ్యాయురాలు కార్మికులను తొలగించడానికి సిఎస్ఎన్సి చైర్మన్ ఎమ్మార్వోను, ఎంఈఓ విచారించకుండానే తొలగించడం, ఏడవ తారీకు రోజు వద్దనే కొత్తవారిని కానీ దానిని కూడా తీసుకోక తనకు నచ్చిన వారిని మధ్యాహ్న భోజన కార్మికులుగా నిర్వర్తిస్తానని సొంత నిర్ణయాన్ని మార్చుకోవా లన్నారు. పాత వారిని విధులకు తీసుకోవాలని మాట్లాడి తనకు నచ్చిన వారిని నియమిం చుకోవడం సరికాదన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిష్కరించని పక్షంలో కార్మికులను విధులకు తీసుకునేంతవరకు ఉద్యమాలు చేపడతామని సిఐటియూగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఎం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ గంగాధర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్, జిల్లా నాయకులు నన్నేసాబ్, లతా తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న జోనల్ స్పోర్ట్స్ మీట్

**వసతులను పరిశీలించిన జోనల్ అధికారిని అరుణకుమారి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
జిల్లాలోని లక్షెట్టిపేట్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల లో నిర్వహిస్తున్న 10వ కాళేశ్వరం జోనల్ స్పోర్ట్స్ మీట్-2024లో భాగంగా మంగళవారం సైతం విద్యార్థులకు క్రీడా పోటీలు కొనసాగుతుండగా, విద్యార్థులు ఎంత ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాలుపంచుకుంటున్నారు. సోమవారం ప్రారంభమైన జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో జోనల్ పరిధిలోని సుమారు 15 పాఠశాల నుంచి 1275 మంది విద్యార్థులు, అండర్-14, 17, 19 విద్యార్థులు 10 రకాల క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే రమా కళ్యాణి సోమవారం నుండి మంగళవారం జరిగిన క్రీడా పోటీల వివరాలు, విజేతల వివరాలు, సెమీ ఫైనల్ కు చేరుకున్న జట్ల వివరాలు వెల్లడించారు. జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్- 2024వ భాగంగా లక్షెట్టిపెట్ లో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా పోటీలో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులకు, సిబ్బందికి సమకూర్చిన అన్ని ఏర్పాట్లను మంగళవారం జోనల్ అధికారిని సిహెచ్ అరుణకుమారి పరిశీలించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతి భోజనం, వసతి, తదితర ఏర్పాట్లను పరిశీలించి, వాటి వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల, పాఠశాలల పీడీ లు, పిఈటి లు, ఎస్కార్ట్ టీచరులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వరరావు, పిడి రమాదేవి, పిఈటి మమత కళాశాల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో క్రీడలకు పెద్దపీట

**అట్టహాసంగా ప్రారంభమైన ధర్పల్లి మండల స్థాయి క్రీడా పోటీలు**

**క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి**






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా క్రీడా రంగాభివృద్ధికి పెద్దపీట వేసిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. దుబ్బాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహి ంచిన ధర్పల్లి మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో ఎంతో ప్రతిభ నైపుణ్యతలు దాగి ఉంటాయని, వాటిని వెలికి తీసేందుకు గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఈ క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడా రంగా అభివృద్ధికి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందులో భాగంగా క్రీడా వరుసటి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. మండల స్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటి అంచలంచెల ంగా ఎదుగుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నిర్వహణ కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ రాజుకు సహకారం అందిస్తూ ఈ క్రీడా పోటీల విజయవంతానికి ముందుంటున్న గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు క్రీడా జ్యోతిని వెలిగించి టోర్నమెంట్ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహన కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ధర్పల్లి మండలం దుబ్బాకలో 68వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ప్రత్యేక అతిథిగా జిల్లా విద్యాధికారి అశోక్, విశిష్ట అతిథులుగా జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్, ప్రధానోపాధ్యాయులు శశికళ పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ క్రీడలకు మండల పిఆర్టీ అధ్యక్షుడు వెంకటరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ తో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వి డి సి చైర్మన్ చిన్నోళ్ళ వినోద్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, గంగాధర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, పోతన్న, ఫిజికల్ డైరెక్టర్లు సంగీతరావు, మల్లేష్ గౌడ్, గంగ మోహన్, ఈ. సురేష్, భూపతి, రాము, సుష్మ తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో టోర్నమెంట్లో 11 ప్రభుత్వ, 8 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# సానుకూల దృక్పథం శాస్త్రీయ ఆలోచనకు బాలోత్సవాలు దోహదం

**ఉద్యమ నేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పిల్లలకు సానుకూల దృక్పథం, శాస్రీయ ఆలోచనకు ఈ బాలోత్సవాలు ఎంతో ధోహధ పడతాయని ఉద్యమ నేత, ఎమ్మెల్సీ ప్రొఫెషర్ కోదండరాం అన్నారు. స్థానిక మోపాల్ లోని ప్రెసిడేన్సీ స్కూల్ లో నిర్వహించిన నిజామాబాద్ భాలోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక, మల్లు స్వరాజ్యం, తాప్రా ఆధ్వర్యంలో నిర్వాహించే బాలోత్సవ కార్యక్రమం సమాజ మార్పునకు, విద్యార్థుల్లో వివిధ రుగ్మతలను పారద్రోలి మంచి నడవడిక, నైపుణ్యాలు, లక్షణాలకు ఉప్యక్తంగా ఉంటుందన్నారు. భయంతో బట్టీ చదువులు కాకుండా ఆడుతూ, పాడుతూ ఆనందంగా బాగా చదువుతున్నారని, వెన్నుతట్టుతే మెరుకల్లాగ తయారవుతారన్నారు. విద్యాహక్కు చట్టం, అందరికి విద్య అమలులీడదని వారు అన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ స్థాళ్ళను, విభాగలను సందర్శసించారు. జిల్లా విద్యశాఖ అధికారి పీ. అశోక్, సౌత్, నార్త్, రూరల్ మోపాల్ మాండలాల మండల విద్యాధిఖారులు హాజరై చక్కటి విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమం మని అన్నారు. బాలోత్సవ స్టీరింగ్ కమిటీ బాద్యులు నర్రా రామారావు మాట్లాడుతూ పిల్లల్లో పండుగ వాతావరణంలో ఆడుతూ...పాడుతూ అన్ని అంశయాలపై చైతన్యం చేసి ప్రతీది ప్రశ్నంచే విధంగా తయారుకావడానికి బాలోత్సవాలు ధోహదపడతాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ హాజరై బాలోత్సవ నిర్వాహకులను అభినందించారు. కమిటీ ప్రతినిధులు డాక్టర్ జహాని నెహ్రు, రాం మోహన్ రావు, రవీంద్రనాథ్ సూరి, ప్రెసిడన్సీ ప్రిన్సిపాల్ పవన్ కుమార్, డాక్టర్ రాంమోహన రావు, వాసుదేవరావు, గంగాకిషన్ ప్రసాదరావు, కోయేడి నర్సింలు, ఘన్పూర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రమోద్ కార్యక్రమానికి సహకరించన అందరికి ధన్యవాదములు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం, డాన్స్, కళాకారుల పాటలు అందరిని అలరించాయి.

# విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

**త్రిబుల్ ఐటీ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతి ప్రియ తల్లిదండ్రులను పమర్శ**

**ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్**

**యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాసర త్రిబుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న స్వాతి ప్రియ కుటుంబాన్ని ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్, ఇర్ఫాన్ పరామర్శించారు. అనంతరం వేణురాజ్, ఇర్ఫాన్ మీడియాతో మాట్లాడుతూ స్వాతి ప్రియ మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని అన్నారు. స్వాతి ప్రియ తల్లిదండ్రులతో మాట్లాడినప్పుడు తను చాలా బాగా చదువుతుందని, క్రమశిక్షణ కలిగిన అమ్మాయి అని, త్రిబుల్ ఐటీలో సీటు సాధించిందంటే చాలా ప్రతిభ ఉన్న విద్యార్థి స్వాతి ప్రియ అని అర్థమైందని, అలాంటి ఉజ్వల భవిష్యత్తు ఉన్న స్వాతి ప్రియ వ్యక్తిగత కారణాలవల్ల ఆత్మహత్య చేసుకోవడం మమ్మల్ని తీవ్రంగా కలిచి వేసిందని ఆయన అన్నారు. విద్యార్థులు ఎవరైనా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, ప్రతిదానికి ఆత్మహత్య సమాధానం కాదని, మీపై ఆశలు పెంచుకున్న మీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల నమ్మకాన్ని కలల్ని ఆశయాలని అర్ధాంతరంగా ఆత్మహత్య చేసుకుని వారికి కడుపుకోతను మిగిల్చొద్దని ఆయన కోరారు. స్వాతి ప్రియ ఆత్మహత్య పై విచారణ చేపట్టాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, స్వాతి ప్రియ నిజంగానే వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుందా లేకపోతే ఎవరైనా స్నేహితులు గాని బంధువులు గాని ఇతర వ్యక్తులు గాని వేధింపులకు గురి చేశారా, లేక వారి తల్లిదండ్రులకు ఎవరిపైన నైనా అనుమానం ఉంటే వారందరిని విచారణ చేపిస్తామని, స్వాతి ప్రియ ఆత్మహత్యపై ఏమైనా అనుమానాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి కిరణ్, హరీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# వారాంతపు సంత ప్రారంభం..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండల కేంద్రంలో దాశరధి సెంటర్లో నిత్యవసర సరుకులు కూరగాయలు అందుబాటులో ఉండేలా వారం తపుసంతను ఏర్పాటు చేయడమైనది ఈ యొక్క సంతను కాంగ్రెస్ పార్టీమండల ప్రధాన కార్యదర్శి సుదగానినగేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్యం రమేష్.మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జాంగిర్ పాషా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యూత్ గాడి పెల్లి జీవన్ మండల ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు గంగార బోయినశ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదం గ్రామ ఉపాధ్యక్షులు ఉప్పలయ్య దాసరి శ్రీనివాస్ ఖండ శంకరయ్య బొల్లు వెంకన్న మాజీ కోఆప్షన్ సభ్యులు మూసిన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఐటి ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న జిల్లావాసి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మలేషియాలో జరిగిన అంతర్జాతీయ ఐటీ సదస్సులో పాల్గొన్న తెలంగాణ ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు. ఐటీ మంత్రి చేతుల మీదుగా ఐటి ఎక్యులెన్సీ అవార్డును మండలంలోని చిన్న రాంపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త మారుతి కుర్మ అందుకోవడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఎన్నారైలకు తెలపడం జరిగింది. మారుతి కురుమ మాట్లాడుతూఈ అవార్డు నాకు రావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. అవార్డు రావడం పట్ల సొంత గ్రామంలోని రాంపూర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



# కాలనీలో హల్చల్ సృష్టించిన ఆవు..

**పలువురిపై దాడి చేసిన వైనం..**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని షర్బతి కెనాల్ శివాజీ నగర్లో ఓఆవు హల్చల్ సృష్టించింది. మంగళ వారం కాలనీలో ఆవు ప్రసవించింది. అటు వైపుగా వెళుతున్న పలువురిపై దాడిచేసి గాయ పర్చింది. కాలనీకి చెందిన మూడు సంవత్సరాల ఓ బాలుడిపై దాడి చేయడంతో లివర్ డ్యామేజ్ కావడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు.గాయాలైన మరో ముగ్గురిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. కాలనీ వాసులు గోశాల నిర్వాహకులకు సమాచారం ఇవ్వడంతో గోశాల నిర్వాహకులు సంఘటన స్థలానికి చేరుకొని ఆవును బంధించి లేగదూడను ఆటోలో గోశాలకు తరలించారు. దీంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

# గంజాయి మొక్కను పెంచుతున్న నిందితుడి అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాండూరు బారెవాడ కు చెందిన ఇడిదినేని నాగయ్య తన ఇంటి పెరటిలో గంజాయి మొక్కను పెంచు తుండగా మంగళవారం మొక్కను స్వాధీనం చేసుకొని, నాగయ్య పై కేసు నమోదు చేయడం జరిగిందని తాండూరు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి ఆదేశాలతో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్ బెల్లంపల్లి ఎసిపి ఏ రవికుమార్ తాండూరు సిఐ కుమారస్వామి సూచనలతో గంజాయి మొక్కను పెంచుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో, పోలీస్ సిబ్బందితో దాడి చేసి, నాగయ్య ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నాగయ్య పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గంజాయి నిషేధిత మత్తు పదార్థాల గురించి ప్రజలకు ఏమైనా సమాచారం తెలిసిన యెడల వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా ఉంచడం

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొబైల్ అంబులెన్సు కంటి పరీక్షలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామీణ ప్రాంతాలలో కంటి చూపులో ఇబ్బందులు ఉన్న వారికి మొబైల్ అంబులెన్స్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా అధికార ప్రతినిధి కరటూరి సూర్య నారాయణ తెలిపారు.మంగళవారం ఎడపల్లి మండలంలోని దుబ్బాతాండ గ్రామంలో మొబైల్ అంబులెన్స్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు.జిల్లాలోని బోధన్, బాన్సువాడ, నిజామాబా ద్ నియోజకవర్గాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొబైల్ అంబులెన్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా అంబులెన్స్ లోనే అన్ని సౌకర్యాలతో కంటి పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఈ మొబైల్ అంబులెన్స్ ద్వారా కంటి పరీక్షలో నిర్వహిస్తామన్నారు.మంగళవారం దుబ్బాతాండ గ్రామంలో 15 మందికి కంటి ఆపరేషన్లను నిర్ధారించినట్టు తెలిపారు.వీరికి బోధన్ కంటి ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు గంగారెడ్డి, కదం ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

# సింగరేణి పరిరక్షణకై రౌండ్ టేబుల్ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి పరిధిలోని బొగ్గు గనుల పరిరక్షణకై సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నవంబర్ 14న పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పార్టీ జిల్లా కమిటీ నాయకుడు దూలం శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు గనుల వేలంపాటను రద్దుచేసి, సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని నిర్వహించా రౌండ్ టేబుల్ సమావేశానికి పట్టణంలోని మేధావులు, వివిధ రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, సింగరేణి పరిరక్షించుకోవడానికి వారి వారి ఆలోచన విధానాలు, సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన న సింగరేణిని ఐక్యంగా అందరం కలిసి రక్షించుకుంటేనే రేపటి మన భవిష్యత్తుకు, మన పిల్లల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని తెలిపారు. సింగరేణికి బొగ్గు గనుల కేటాయింపు కొరకు అందరి సహకారంతో కార్యచరణ రూపొందించుకొని, ముందుకు వెళ్లడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలని కోరారు.



TIMES OF VARTHA (13-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/13/2024 6:14 AM Page 5



## వృద్ధుని హత్యకు కారణం పేకట రాయుళ్ల పనేనా..?

### కొంతమంది ప్రజా ప్రతినిధులు పేకాట నిర్వాహకలకు అండ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



దీపావళి పండుగ సందర్భంగా పేకాట ఆడుకోవడానికిబాన్స్వాడ కు చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి, ఒక ప్రతినిధి పేకాట ఆడే వాళ్ళ జోలికి వెళ్ళకండి అంటూ పోలీసుల కు ఒత్తిడీలు తేవడంతో, దీపావళి పండుగ సందర్భంగా విచ్చలవిడిగా పేకాట కొనసాగింది... ప్రస్తుతం కూడా అటవీ ప్రాంతంలో జూదం, కొన్ని ఇండ్లలో పేకాటకొనసాగుతుంది... పచ్చని సంసారాలు చిన్న భిన్నం చేసే ఈ పేకాట నిషేధించవలసిన ప్రజా ప్రతినిధులు అండగా ఉండటం, సోమ వారం రాత్రి జరిగిన వృద్ధుని హత్య పేకాట రాయుళ్ల పని అయి ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ స్థిరాస్తి వ్యాపారి కోట్ల రూపాయలు పెట్టి భవనం నిర్మాణం పనులు చేపట్టినప్పటికీ అక్కడ సీసీ కెమెరాలు లేకపోవడం పేకాట ఆడవారికి కలిస్తే కాలమైంది. సోమవారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్న వారి మధ్య గొడవ జరగడం, ఈ భవనానికి వాచ్మెన్ గా ఉంటున్న సాలే వెంకటి మధ్య గొడవలు జరిగినట్లు తెలుస్తుంది. పేకాట ఆడిన డబ్బుల విషయంలోనే గొడవ జరిగి ఉండడంతో కొంతమంది పేకాట ఆడిన వ్యక్తులే సాలె వెంకట్ ని హత్య చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రిపూట అక్కడ పేకాట ఆడిన వారిని అదుపులోకి తీసుకుంటే హత్య ఘటన వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే దిశగా పోలీసులు సైతం దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

### ఆన్‌లైన్‌లో నమోదు కానీ ఖాతాదారుల వివరాలు
### గడువు ముగిసిన అందని డిపాజిట్ డబ్బులు
### విలేకరుల సమావేశంలో బాధితుడు చిలుక సంజీవ్

## సహారా సిబ్బంది ఘరానా మోసం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని సహారా ఇండియా పరివార్ లో ఏజెంట్లుగా పనిచేస్తున్న శ్రీనివాసరావు, ఎస్టీ రాములు తమ వద్ద నుండి రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేయించి, నా ఖాతా వివరాలు ఆన్లైన్లో నమోదు చేయకుండా తనను మోసం చేశారని పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన చిలుక సంజీవ్ ఆరోపించారు. మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను 2014లో రెండు లక్షల రూపాయలు సహారా ఇండియా పరివార్లో డిపాజిట్ చేస్తే, 5,14,092 రూపాయలు మెచ్యూరిటీ వస్తుందని నమ్మించి, తన డబ్బులను సహారా లో డిపాజిట్ చేయించారని తెలిపారు. 2020లో తన డిపాజిట్ గడువు ముగిసిన నేటికీ తనకు మెచ్యూరిటీ డబ్బులు రాలేదని ఆరోపించారు. సహారా కార్యాలయానికి వెళ్లి, ప్రశ్నించగా శ్రీనివాసరావు, ఎస్టీ రావు లు ఇరువురు తమకు సంబంధం లేదని, సెబీ పరిధిలో సహారా చెల్లింపుల వ్యవహారం నడుస్తుందని దురుసుగా సమాధానం చెప్పారన్నారు. ఈ విషయమే తాను స్వయంగా హైదరాబాద్ లోని సహారా జోనల్ కార్యాలయంలో సంప్రదించగా, తన మాస్టర్ కాపీ, మెంబర్షిప్, అకౌంట్ ఓపెనింగ్ ఖాతాలు ఆన్లైన్లో లేవాలని తెలుపగా, తిరిగి తాను సిఆర్సిఎస్ లో తన వివరాలు నమోదు చేయగా, తన బాండ్లు సైతం ఆన్లైన్లో లేవని తెలిసిందన్నారు. ఆన్లైన్లో వివరాలు నమోదు కాక, తన బాండ్లు సైతం అన్ లైన్ లో లేకపోవడంతో తీవ్ర మానసిక క్షోభకు గురై, సహారా కార్యాలయాల చుట్టు తిరుగుతూ, అనేక ఇబ్బందులకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పని చేసుకొని కుటుంబాన్ని పోషించే తన డబ్బులు సహారా ఇండియా పరివార్లో ఉండటంవల్ల తనకు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ విషయమై పట్టణ పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, పోలీసులు స్పందించి, తగు విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని, తన డబ్బు తనకు ఇప్పించాలని వేడుకున్నాడు.

## వ్యాపారులపై కక్ష సాధింపుతోనే కూల్చివేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యాపారస్తులు ఓటు వేయలేదని ఉద్దేశ్యంతోనే వ్యాపారస్తులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వారిని ఇబ్బందుల గురి చేస్తూ, పట్టణంలో కూల్చివేతలు చేపట్టాడని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల లోని అర్చన టెక్ చౌరస్తా నుండి మార్కెట్ రోడ్డు వైపు మున్సిపల్ అధికారులు ఎలాంటి టెండర్ లేకుండా, డిపిఆర్ సిద్ధం కాకముందే, బడ్జెట్ కేటాయించకూడనే డ్రైనేజీ నిర్మాణం కోసం కందకం తవ్వడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. గత నెల రోజులుగా రహదారుల విస్తరణ పేరుతో, ఎలాంటి డిపిఆర్ లేకుండా, ప్లాన్ లేకుండా ఇష్టం వచ్చినట్టు ఎమ్మెల్యేనే ఇంజనీర్ లా వ్యవహరిస్తూ, స్వయంగా ప్రతి దుకాణం ఎంతవరకు కూలగొట్టాలో చెప్పడం కక్ష సాధింపు చర్య అని ఆరోపించారు. అక్రమ కట్టడాలకు బిజెపి సైతం వ్యతిరేకమని, కానీ అభివృద్ధి, రోడ్డు విస్తరణ పేరుతో ఎలాంటి ప్రణాళిక లేకుండా కేవలం వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని, ఇటువంటి చర్యలు చేపట్టడం సరికాదన్నారు. పట్టణంలో డంపింగ్ యార్డ్, హిందూ స్మశాన వాటిక, రైల్వే ఓవర్ బ్రిడ్జ్, గోదావరి నదిపై వంతెన వంటి అనేక ప్రధాన సమస్యలున్న, ఎమ్మెల్యే అవి ఏవి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మార్కెట్ రోడ్ లో ఒకరు ఇల్లు కూలగొట్టకుండా హైకోర్టు నుండి స్టే తెచ్చుకుంటే, మున్సిపల్ అధికారులు కోర్టు స్టేకు సైతం గౌరవం ఇవ్వకుండా రాత్రికి రాత్రే వారి ఇంటి ముందు భారీ కందకాన్ని తవ్వి ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. ఎలాంటి టెండర్ లేకుండా డ్రైనేజీ నిర్మాణం కోసం కందకం తవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మంచిర్యాల అభివృద్ధికి బిజెపి పార్టీ పూర్తిగా సహకరిస్తుందని, కానీ పక్కా ప్రణాళికతో, నష్టపోతున్న అందరితో చర్చించి, నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వరరావు, గుండా ప్రభాకర్, గడ్డం స్వామి రెడ్డి, బింగి ప్రవీణ్, చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, మేరేడికొండ శ్రీనివాస్, కాశెట్టి నాగేశ్వరరావు, రాకేష్ రెన్వా, ముదాం మల్లేష్, పచ్చ స్వప్న రాణి, దుర్గాప్రసాద్, గాజుల ప్రభాకర్, చిరంజీవి, పవన్, రాజమౌళి, శివ, తరుణ్ లు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని,చందూర్,రుద్రుర్ మండలాల లబ్ధిదారులకు మంగళవారం చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. బాన్సువాడ నివాసంలో బాన్సువాడ పట్టణ బీడీ వర్కర్స్ కాలని,శాంతి నగర్ 2 బిహెచ్కె లబ్ధిదారులకు 27 లక్షల బిల్లుల చెక్కులను పంపిణీ చేశారు. వర్ని మండల కేంద్రం సి సి డి హాల్ లో వర్ని మండలంలో 85 మంది లబ్ధి దారులకు 85లక్షల 9 వేల 860 రూపాయలు, రుద్రుర్ మండలం 52 మంది లబ్ధి దారులకు 52 లక్షల 6వేల 32రూపాయలు ,చందూర్ మండలం 30 మంది లబ్ధి దారులకు 30 లక్షల 3 వేల 480 రూపాయలు మొత్తం 167 మంది లబ్ధి దారులకు 1కోటి67లక్షల19 వేల 372 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ శ్రీ వికాస్ మహతో ,బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా , బాన్సువాడ, వర్ని, చందూర్,రుద్రుర్ మండలాల ప్రజాప్రతి నిధులు, నాయకులు,లబ్ధిదారులు,తదితరులు,పాల్గొన్నారు

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చన మహోత్సవం..





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదిరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన మహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు నాగుల్ గామా పద్మా- విట్టల్ శివ దుర్గ గోల్డెన్ సిల్వర్ మర్చంట్ యాజమాన్యం వారి ఆర్థిక సౌజన్యంతో అన్నప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. ఈనెల 4 వారాల అన్న ప్రసాద వితరణ దాతగా వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## సీతంపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన జాల లక్ష్మికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సుమారు 27,500/- పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు,నాయకులు నర్సింగుల చినభిక్షమయ్య, గజగిరి లక్ష్మి నర్సింహా స్వామి కమిటీ మెంబెర్ బూర వీరబాబు, ఆవుల బాబు. తదితరులు పాల్గొన్నారు.

## కల్కి చెరువులో గుర్తుతెలియని మహిళా శవం లభ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ లోని కల్కి చెరువులో ఒక గుర్తు తెలియని మహిళా శివం ఉందని మంగళవారం ఉదయం సమాచారం రాగా వెంటనే బాన్సువాడ పోలీస్ సిబ్బంది వెళ్లి శవాన్ని బయటకు తీసి పరిశీలించగా ఈమె వయసు సుమారుగా 40 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు ఉంది. ఈమెను ఎవరైనా ఎరుపు రంగు డిజైన్ చీర, నలుపు రంగు జాకెట్, పింక్ కలర్ జాకెట్ ధరించి కలదు, గుర్తించినట్లయితే బాన్సువాడ పోలీస్ సిబ్బందికి సమాచారం అందించగలరు బాన్సువాడ టౌన్ సిఐ 8712686167.



## డ్రైనేజీని శుభ్రపరుస్తున్న పంచాయతీ సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయరాజు, గ్రామ కార్యదర్శి బి. చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది కాలవల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించుచున్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంభం వీరభద్రం.నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన గురిజాల మహాలక్ష్మి 42,500.రూపాయల చెక్కును అంబటి అందజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు వెచ్చ మంగయ్య, కంచర్ల దేవస్వామి, శెట్టిపోగు దేవస్థానం, గ్రామస్తులు బైరు రమేష్, ఎస్ ఆదాం,దుగ్యాల ఉప్పలయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా అసెంబ్లీ నియోజక వర్గంలో బిలోలి తాలూకాలోని కొండల్ వాడి గ్రామంలో నాందేడ్ పార్లమెంట్ అభ్యర్థి రవీంద్ర చౌహన్ తో కలిసి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి వారిని చేతన పరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు.పార్లమెంట్ అభ్యర్థి రవీంద్ర చౌహన్, దెగ్లూర్ కాంగ్రెస్ అభ్యర్థి నివర్తి రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ బిలోలిలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 14న నిర్వహించే ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ బహిరంగ సభను పార్టీ కార్యకర్తలు, ప్రజలు, రైతులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీనియస్ -4ని ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోండి : ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ప్రతి మనిషిలో ఏదో ఒక రకమైన ప్రతిభ కలిగి ఉంటాం. కానీ ఆ ప్రతిభను బయటికి తీసే అవకాశం లేక చాలామంది ఎదురుచూస్తూ ఉంటారు. అలా ప్రతిభ కలిగి అవకాశం కోసం ఎదురుచూస్తున్నవారికి జీనియస్ ఫోర్ గొప్ప అవకాశం అని సహజ నేచురల్స్ అధినేత గుత్తా ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం బోనకల్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 రూపాయల సభ్యత్వంతో జీనియస్ -4 సభ్యులుగా చేరి తమ ప్రతిభను పరీక్షించుకోవాలని, దీనికి వయసుతో సంబంధం లేదని, అన్నారు. జీనియస్ 4 అధ్యక్షుడు పల్లా కొండలరావు మాట్లాడుతూ గతంలో జరిగిన జీనియస్ వన్ జీనియస్2 జీనియస్ -3 లా కాకుండా సరికొత్తగా తో దీన్ని ప్రవేశపెట్టామని, గతంలో బోనకల్ మండల కు పరిమితైన ఈ కార్యక్రమం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని రాబోయే రోజుల్లో దీన్ని మరింత విస్తృతంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి పల్లె ప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య , ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేలాద్రి కార్యదర్శి గౌతమ్ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బడే, సభ్యులు మంద సత్యానందం బాజీ షరీఫ్,మాగి ముఖేష్ ,నాగటి రాజశేఖర్ ,షేక్ పెంటు ,తగరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా కొనసాగిస్తున్నారు. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఫణీంద్ర, గ్రామపంచాయతీ కార్యదర్శి హుస్సేన్ కలిసి కొనసాగిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా వారితో పాటు మరో పదిమంది ఎన్యూమరేటర్లు గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజల నుండి వివరాలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు వి.సదానందం, కొర్ర రాజు, డి.ఉపేందర్, పరిపూర్ణాచారి, రేణుక, రాణి, సుజాత, సుధా, స్వామి, అశోక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యేవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టొద్దు



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఆమలు పూర్తయ్యేంత వరకు ఉద్యోగ నియమాకాలను చేపట్టొద్దని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పక్క రాష్ట్రంగా ఉన్న కర్ణాటక రాష్ట్రం కూడా ఇటీవల ఆ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియమాకాలు నిలిపివేస్తామని తీర్మానం చేసినట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ నియమాకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో సమావేశమై ముఖ్యమంత్రి చర్యలను ఖండిస్తూ కార్యాచరణ సిద్ధం చేసేందుకు కూడా వెనకాడమని స్పష్టం చేశారు. మాదిగలకు న్యాయం జరిగేంత వరకు పెద్ద ఎత్తున ప్రజాస్వామిక ఉద్యమాలను నడిపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, వర్ధన్నపేట పట్టణ నాయకులు చింత మురళి, వర్ధన్నపేట మండల కన్వీనర్ మంద అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమం మండలంలోని రామారం గ్రామంలో నిర్వహించారు. ఈ శిబిరం ను ధమ్మన్నపేట పశువైద్యాధికారి డాక్టర్ ఎం.రాజేందర్ నాయక్ ప్రారంభించి, హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుడుతాయని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 58 పశువులు రాగా, 28 ఎదకు రాని, 26 దూడలకు నట్టల నివారణ మందులు, 4 గెదేలకు కృత్రిమ గర్భధారణ, 13 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు తెలిపారు. గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశువులకు వేసినట్టు తెలిపారు. ఈ శిబిరంలో వి.ఏ.దీకొండ సాయిరాం, గోపాలమిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు మైధం రజిత, మల్లెపాక సంపత్, సుదగోని గోపాల్, గుజ్జరి రాజు, చిలువేరి నగేష్, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి శిఖరం పడిదల నవీన్‌కుమార్

- సాధారణ ఉద్యోగి నుండి కంపెనీ స్థాపించే వరకు ఎదిగిన యువ కెరటం
- వందలాది మందికి ఉపాధి అవకాశాల సృష్టికర్త
- మలేషియాలో యంగ్ ఎంటర్ప్రైనర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత
- వృత్తిలో నైపుణ్యం చూపిస్తూ అంచెలంచెలుగా ఎదుగుదల
- ఎన్నో సవాళ్లను ఛేదించుకుంటూ విజయపథంలోకి...



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలనే లక్ష్యంతో ఎంతోమంది అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ ప్రయత్నం చేయడంతో పాటు తను కన్న కలల్ని నిజం చేసుకోవాలనే పట్టుదలతో యువ పారిశ్రామికవేత్తగా ఎదిగి యువతకు స్ఫూర్తిగా నిలిచాడు పడిదల నవీన్ కుమార్. సాధారణ ఉద్యోగి నుండి కంపెనీ స్థాపించే వరకు ఎదిగిన యువ కెరటం పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి సాధారణ ఉద్యోగిగా ఓ కంపెనీలో చేరిన నవీన్ కుమార్ తన కలలని సాకారం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో తన గురువు సలహాలు, స్నేహితుల ప్రోత్సాహంతో సివిల్ ఇంటీరియర్‌లో మంచి పట్టున్న నవీన్ కుమార్ పిహెచ్ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ స్థాపించి, సివిల్ ఇంటీరియర్ రంగంలో అడుగుపెట్టాడు. ఓ సాధారణ ఉద్యోగిగా తను ఆగిపోకుండా తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలని పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో సాధారణ ఉద్యోగి నుండి కంపెనీ స్థాపించే వరకు ఎదిగిన యువ కెరటం నవీన్ కుమార్. పట్టుదలను నమ్ముకొని పెట్టుబడిగా మలుచుకొని నూతన ఆలోచనలతో పారిశ్రామిక రంగంలో విజయాలు సాధిస్తున్నాడు.

## వందలాది మందికి ఉపాధి అవకాశాల సృష్టికర్త

ఒక సాధారణ పేద కుటుంబానికి చెందిన పడిదల నవీన్ కుమార్ ఉన్నతమైన ఆలోచనలతో వందలాది మందికి ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కంపెనీని స్థాపించారు. కంపెనీ స్థాపించడం మాత్రమే కాకుండా కంపెనీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారిని వృత్తిలో నైపుణ్యత సాధించే విధంగా తీర్చిదిద్దుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## మలేషియాలో యంగ్ ఎంటర్ప్రైనర్ అవార్డు

వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండలంలోని ముత్తోజీపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నవీన్ కుమార్, వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామంలో స్థిరపడి హనుమకొండ జిల్లా కేంద్రంలోని శిశు మందిర్ లో పదవ తరగతి వరకు చదివి, ఆదిలాబాద్ జిల్లాలో పాలిటెక్నిక్ చదివి మెకానికల్ విభాగంలో పట్టా సాధించాడు. యువ పారిశ్రామికవేత్తగా పడిదల నవీన్ కుమార్ ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటూ విజయాలను కైవసం చేసుకున్న తనకు ఇటీవలే అంతర్జాతీయ స్థాయిలో యువ పారిశ్రామికవేత్తగా అవార్డు దక్కింది. మలేషియా దేశంలో తెలంగాణ అసోసియేషన్ 10 వ వార్షికోత్సవాలు ఇటీవలే జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మలేషియా ప్రధాని చీఫ్ అడ్వైజర్ డాటో రొమాలి ఇసాక్ చేతుల మీదుగా యంగ్ ఎంటర్ ప్రెన్యువర్ మెన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు.

## వృత్తిలో నైపుణ్యం చూపిస్తూ అంచెలంచెలుగా ఎదుగుదల

పాలిటెక్నిక్ విద్యను అభ్యసించిన నవీన్ కుమార్ హైదరాబాద్ లోని విప్రో కంపెనీలో ఇంజనీర్ గా చేరి తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నైపుణ్యతను ప్రదర్శిస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. తను చేసే పనిలో ఎన్నో ప్రశంసలు అందుకొని 2012 నుండి 2016 వరకు విప్రో కంపెనీలో పని చేసి, ఆ తర్వాత తానే స్వయంగా కంపెనీని స్థాపించి, పట్టుదలతో ఏదైనా సాధించగలమని నిరూపించాడు.

## దేశ వ్యాప్తంగా పిహెచ్ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సేవలు

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ గచ్చిబౌలి లో నవీన్ కుమార్ స్థాపించిన హెచ్ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అద్భుతమైన ఫలితాలను పొంది, కార్మికులు, ఉద్యోగులతో దేశ వ్యాప్తంగా సివిల్ ఇంటిరియర్ కాంట్రాక్టులు సాధించింది. బిజినెస్ రంగంలో అగ్రగామిగా ఉన్న విప్రో, మైక్రో సాఫ్ట్, టెక్ మహేంద్ర, మహేంద్ర యూనివర్సిటీ, యూనిసెఫ్, సయంట్ వంటి కంపెనీలు నవీన్ కుమార్ కు క్లైంట్స్ గా ఉన్నాయి. విజయానికి మంత్రం కష్టం, పట్టుదలేనని నమ్మిన నవీన్ కుమార్ భవిష్యత్తులో భారతదేశం మొత్తం తన కంపెనీ సేవలు విస్తరించేలా లక్ష్యాన్ని ఏర్పరుచుకున్నాడు.

# అధికారులపై దాడులు అమానుషం

## పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:



వికారాబాద్ జిల్లా లగచెర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, తహశీల్దారులపై దాడులకు పాల్పడిన దుండగులను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్ డిమాండ్ చేశారు. లగచెర్లలో జరిగిన దాడికి నిరసనగా మంగళవారం ఐనవోలు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ కె.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్ మాట్లాడుతూ... అధికారులపై దాడులకు పాల్పడడం అమానుషం, హేయమైన చర్య అని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్-నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య మాట్లాడుతూ.... ఒక జిల్లా కలెక్టర్ స్థాయి అధికారికే భద్రత లేని పరిస్థితి నెలకొంది. అంటే చిన్న స్థాయి ఉద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ సంఘటనపై ఉన్నత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కె.అనిల్ కుమార్, మండల గిర్దావర్ ఆర్ రాణి, అదనపు గిర్దావర్ ఎం.మల్లయ్య, జూనియర్ సహాయకులు బి.రమేష్, ఎండీ మొహినొద్దీన్, జె.విజయ, బి.జయశ్రీ, ఎం.సాంబరాజు, ధరణి ఆపరేటర్ ఎం.సత్య, చైన్ మెన్ జి.ఐలయ్య, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో మెరిసిన తూల్ల నిధిలా నేహా

## అండర్-9 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన అల్ఫోర్స్ విద్యార్థిని

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి పలువురి అభినందనలు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన తూల్ల నిధిలా నేహా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న తూల్ల నిధిలా నేహా అనే విద్యార్థిని గోవాలోని కరస్వడా లోని పెడ్డెమ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వరల్డ్ ఫునాకొషి షాటోఖాన్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 10 వ తేదీ వరకు నిర్వహించిన పద్నాల్గవ ఎఫ్.ఎస్.కె.ఏ వరల్డ్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో అండర్-9 విభాగంలో బంగారు పతకాన్ని సాధించింది. గ్రాండ్ మాస్టర్ హన్షి కెవిన్ ఫునాకొషి, టోర్నమెంట్ ప్రెసిడెంట్ హన్షి హసన్ ఎం.ఇస్మాయిల్, టోర్నమెంట్ డైరెక్టర్ హన్షి జోస్ చాగస్, టోర్నమెంట్ కో ఆర్డినేటర్ సెన్సీ సునీల్ చౌహాన్ చేతుల మీదుగా నిధిలా నేహాకు గోల్డ్ మెడల్ అందజేశారు. వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని నిధిలా నేహాను పాఠశాల యాజమాన్యం, గ్రామస్థులు, అభినందనలు తెలిపారు.

# రోహిత్ స్థానంలో రాహుల్‌ను తీసుకుంటాం: గంభీర్

## మెరుగైన ప్రదర్శన చేస్తాం ప్రధాన కోచ్ గౌతం గంభీర్



ముంబై: ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్ స్పష్టం చేశాడు. సిరీస్‌లో తాము అంచనాలకు మించి రాణించడం ఖాయమన్నాడు. న్యూజిలాండ్ సిరీస్‌లో ఓడినంత మాత్రాన తమను తక్కువ చేసి చూడడం సరికాదన్నాడు. ఎలాంటి స్థితినైనా ఎదుర్కొని ముందుకు సాగే సత్తా భారత్‌కు ఉందన్నాడు. జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదన్నాడు. తొలి టెస్టుకు రోహిత్ అందుబాటులో లేకుంటే జస్ప్రీత్ బుమ్రా నాయకత్వం వహిస్తాడన్నారు. రోహిత్ స్థానంలో ఓపెనర్ గా కెఎల్ రాహుల్ తీసుంటామని స్పష్టం చేశారు. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిల ఫామ్‌లకు సంబంధించి ఎలాంటి ఆందోళన లేదన్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై వీరిద్దరూ మెరుగైన బ్యాటింగ్‌ను కనబరుస్తారనే నమ్మకం ఉందన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ సమతూకంగా ఉందన్నాడు. ఆస్ట్రేలియాను ఓడించే అస్త్రాలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయన్నాడు. ఏ జట్టుకైనా గెలుపోటములు సహజమని, తమకు కూడా న్యూజిలాండ్ సిరీస్ ఇలాంటి ఫలితమే ఎదురైందన్నాడు. అయితే కివీస్ చేతిలో ఓడితే తాము ఒత్తిడిలో ఉన్నామని చెప్పడం సరికాదన్నాడు. కాగా, ఆస్ట్రేలియా సిరీస్‌కు బయలుదేరి వెళ్లే ముందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంభీర్ మాట్లాడుతూ ఈ విషయాలు వెల్లడించాడు.

TIMES OF VARTHA (13-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/13/2024 6:14 AM Page 8



## బయటపడనున్న బీఆర్ఎస్, బీజేపీ చీకటి బంధం

మొదటి పేజీ తరువాయి)..




మద్దతునిచ్చిన శరద్ పవార్ తరఫుననైనా ప్రచారం చేయవచ్చు కదా అని అన్నారు. కానీ, మహారాష్ట్రలో కాంగ్రెసకు ఓటు వేయవద్దని కేటీఆర్ చెబుతున్నారని, అంటే బీజేపీకి వేయమనే కదా అని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం, లోక్‌సభ ఎన్నికల్లో సీట్లు కోల్పోయారని, ఇప్పుడు మెదడు కూడా కోల్పోయారని ఎద్దేవా చేశారు. వాళ్లను చూసి జాలి పడడం తప్ప, ఆలోచించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

### కాంగ్రెస్ 20 ట్వంటీ ఆడాలి

కాంగ్రెస్ సుధీర్ఘ ఆలోచన కలిగిన పార్టీ అని, ఇప్పటికీ టెస్టు ఫార్మాట్ ఆడుతోందని, పార్టీ తన విధానాలను మార్చుకుని 20-20 ఆడాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. హరియాణాలో స్థానిక అంశాల ప్రాతిపదికగా ఎన్నికలకు వెళ్లారని, నరేంద్ర మోదీని అడ్డుకునేందుకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, హరియాణాలో గెలిస్తే రాహుల్ దేశ ప్రధాని అవుతారని ప్రచారం చేసి ఉంటే కాంగ్రెస్ గెలిచేదని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడైనా మోదీ వర్సెస్ రాహుల్ అన్నట్లు పోటీ జరగాలన్నారు. బీజేపీ హిందుత్వ కార్డు హిమాచల్ ప్రదేశ్, కశ్మీరుల్లో పని చేయలేదని తెలిపారు. స్థానిక అంశాలను అధిగమించేందుకు బ్రాండ్ అవసరమని, మోదీ పరివార్ వర్సెస్ రాహుల్ పరివార్ పేరుతో ఎన్నికల్లో దిగాలని సూచించారు. కేవలం సంక్షేమంతో ఎన్నికల్లో గెలవలేమని స్పష్టం చేశారు.

## అభిప్రాయాలు విన్న తర్వాతే ఫార్మాపై నిర్ణయం

మొదటి పేజీ తరువాయి)..



బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఆ దాడి వెనుక ఎవరున్నారో, రాష్ట్రాభివృద్ధి కాకుండా చేయాలని ఎవరు చూస్తున్నారో, అన్ని విషయాలు త్వరలోనే బయటపెడుతా మని అన్నారు. అలాగే ఈ దాడి ఘటనలో ఎవరి వైఫల్యం ఉన్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ ఎందుకు వెళ్లారో తమకేం తెలుసునన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు బీఆర్ఎస్ ఏటీఎంగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించారనీ, దానిని తమకు వారసత్వంగా ఇచ్చారని ఎద్దేవా చేశారు. జార□ండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ఉదయం, బీజేపీ సాయంత్రం ఒకే విషయాన్ని మాట్లాడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటై కాంగ్రెస్ పార్టీపై దాడికి దిగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్‌లోని లగచర్లలో ఇండిస్టియల్ కారిడార్ ఏర్పాటు చేస్తే.. పదివేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. అయితే ప్రజల పేరు చెప్పుకుని బీఆర్ఎస్ నేతలు తెగ బాధ పడుతున్నారంటూ ఎద్దేవా చేశారు.

### సీఎం ఏ సందర్భంలో అన్నారో తెలియదు

'ఇటీవల రవీంద్రభారతిలో నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం చెప్పారు. ఇప్పుడేమో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి అన్న విషయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు వద్ద ప్రస్తావించగా ముఖ్యమంత్రి ఏ సందర్భంలో అన్నారో తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా జర్నలిస్టుల సమస్యలను పొందుపరిచాం. వారి సంక్షేమానికి తాము ప్రాధాన్యత ఇస్తాం. ఇప్పటికే జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాం? అని మంత్రి గుర్తు చేశారు.

## ట్రక్కును ఢీకొన్న ఇన్నోవా కారు ఆరుగురు విద్యార్థులు మృతి



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో మంగళవారం తెల్లవారు జామున రెండు గంటల ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ట్రక్కు, ఇన్నోవా కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కారులో ఏడుగురు విద్యార్థులు ఉండగా, వారిలో ముగ్గురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు దుర్మరణం పాలయ్యారు. వీరంతా అక్కడికక్కడే ప్రాణాలు విడిచిపెట్టారు. మృతులు గునీత్ (19), కామాక్షి(20), నవ్యగోయల్ (23), రిషబ్‌జైన్ (24), కునాల్ కుక్రేజా (23), అతుల్ అగర్వాల్ (24)గా గుర్తించారు. గాయపడిన మరో విద్యార్థి సిద్ధేశ్ అగర్వాల్ డెహ్రాడూన్‌కు చెందినట్టు గుర్తించారు. ఈ ప్రమాదంలో భీకరంగా ట్రక్కు ఢీకొనడంతో ఇన్నోవా ముక్కలైంది. కారును కట్ చేసి మృతదేహాలను వెలికి తీయాల్సి వచ్చింది. ట్రక్కు డ్రైవర్ అక్కడ నుంచి తప్పించుకున్నాడు. మృతదేహాలను పోస్ట్‌మార్టమ్ కోసం డూన్ ఆస్పత్రికి పోలీస్‌లు పంపారు.

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 19వ మండల పూజ మహోత్సవం

### ఈనెల 16 నుండి డిసెంబర్ 27 వరకు ఆలయంలో నిత్య పూజలు గణపతి హెూమాలు

### వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గత 19 సంవత్సరాలుగా శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో దాతల సహాయ సహకారాలతో నిత్య పూజలు గణపతి హెూమం, నవాభిషేకములు, అష్టాద శకలషాభిషేకములు, వస్త్రా లంకరణ, పుష్పాలంకరణ, నిత్య పూజ,గోపూజ, శ్రీ పడిపూజలు నిర్వహించబడ నున్నాయని శ్రీ హరిహరపుత్ర ఆలయ అయ్యప్ప స్వామి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, పాలకవర్గం అధ్యక్షులు నూనే వెంకటేశ్వర్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రతిష్టాత్మకంగా గత 19 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదానం పూజలు నిర్వహించ బడుతున్నాయని వారన్నారు. ఈనెల 16 నుండి డిసెంబర్ 27 వరకు తిరుపతి వాస్తవ్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి, వారి కుమారులు డాక్టర్ శ్రీ శ్రీ సి వెంకటేష్ శర్మ గురు స్వామి, జ్యోతి శాస్త్ర ఆగమ ప్రతిష్ట నిపుణులు ప్రధాన తాత్రివర్యులులతో ఆలయంలో జరిగే నిత్య పూజలు గణపతి హెూమము, నవాభిషేకంలో అష్టాదషకళషాభి శీకము, వస్త్రా లంకరణ, పుష్పాలంకరణ, నిత్య పూజ, గోపూజ,పడిపూజలు నిర్వహించబడనున్నాయని, వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, పాలకవర్గం అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ భాస్కరభట్ల కాశీ విశ్వనాథ శర్మ ఆచార్యత్యమున, పద్మశ్రీ శీనకొండ శివకిరణ్ శర్మ బ్రహమృత్మమున, శ్రీ బి కృష్ణ కుమార్ శర్మ, శ్రీ నిరాకర్ సాహు ఆలయ నిత్యార్చకులు, మరియు రాజీవ్ నంబూ నంబూద్రి వార్ల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించబడ నున్నాయని తెలిపారు. ఈనెల 16న ఆలయ ప్రాంగణంలో గణపతి హెూమం, ఓంకార ధ్వజారోహణం, మండల కార హెూమగుండ ఆవిర్భావము, ధ్వజ పూజ, గోపూజ శ్రీ మహా సుదర్శన హెూమము, బ్రహ్మశ్రీ శివ కిరణ్ శర్మ చండి ఉపాసకులు ఆధ్వర్యంలో నిర్వహించబడను అని తెలిపారు. ఈ నెల 17న మహా ద్వజారోహణము ఉభయాస్తమాన పూజలు ప్రారంభం అవుతాయని అన్నారు. అదేవిధంగా మహా లింగార్చన దివ్య పడిపూజ నిర్వహించబడును. డిసెంబర్ 7న శ్రీ సుభ్రహ్యన్య షష్టి, శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకము, వస్త్రా అలంకరణ, పుష్యాలంకరణ, మరియు కళ్యాణము నిర్వహించబడును. అదేవిధంగా జనవరి 1న అయ్యప్ప స్వామివారికి అఖండ నెయ్యాభిషేకం పడి పూజలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించబడును, జనవరి 10, వైకుంఠ ఏకాదశి రోజున శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తికి అభిషేకములు, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ వకళ్యాణ మహెూత్సవం నిర్వహించబడునని తెలిపారు. జనవరి 25,26న సహస్ర కళాశాల 1246 స్థాపన దేవతా మూర్తుల ఆహ్వానము, హెూమములు జరుపబడునని తెలిపారు. ఈ కార్యక్రమాలు వేద బ్రాహ్మణ పండితులు బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ ప్రధాన తాంత్రివర్యులు, వారి దివ్య కరకరములచే నిర్వహించబడునున్నాయని తెలిపారు, అదేవిధంగా జనవరి 27న 1246 సహస్ర కలశాలలతో వేద బ్రాహ్మణ పండితులతో బ్రహ్మశ్రీ సి వెంకటేశ్వర్లు ప్రధాన తాంత్రిక వర్యులు గారి దివ్య కరకరములచే, శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మూలవిరాట్టుకు స్వయంగా వారి దంపతుల స్వహస్త్రాలచే అభిషేకము జరుగనున్నదని తెలిపారు. అదే విధంగా మండల ముగింపుత్సవం మహీషి సంహారము, మండల పూజ పూర్ణాహుతి, పుష్యాభిషేకము, దివ్య పడిపూజ, ధ్వజ అవరోహణ ము,(కోడి అరక్కం) పవళింపు సేవ, హరివరాసనం, ఉభయాస్తమాన పూజ సంపూర్ణముతో మండల పూజలు ముగించబడును న్నాయని తెలిపారు. పంబ ఆరట్టు రోజున అయ్యప్ప స్వామి గరుడ పక్షి రూపంలో దర్శనం ఇవ్వడం భువనగిరి హరిహరపుత్ర ఆలయ స్వామి దేవాలయం విశిష్టత అని వివరించారు. అయ్యప్ప స్వాములకు 16 నుండి జనవరి 14 వరకు నిత్యాన్నదానము నిర్వహించబడునున్నదని ఆలయ పాలకవర్గం వివరించారు. ఈ సమావేశాల్లో ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్ ఉపాధ్యక్షులు మంచుకొండ వినోద్, శ్రీనివాస్, ఉయ్యాల రమేష్ గుప్తా తదితరులు, జాయింట్ కార్యదర్శి లో, అయ్యప్ప సేవార్థి కొణిత్యాల నాగరాజు పాలకుర్తి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చాలనే కుట్ర..

### బిఆర్ఎస్‌పై కూనంనేని ఫైర్



హైదరాబాద్: పేదల భూజాలపై తుపాకులు పెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఫైర్ చేయాలని బిఆర్ఎస్ కుట్ర చేస్తున్నట్లు కనిపిస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు ఫైర్ అయ్యారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణతో కలిసి ఆయన మంగళవారం -మీడియా సమావేశంలో మాట్లాడారు. విగ్రహ ధ్వంసం, మసీదు రాష్ట్రంలో జరుగుతున్న వరుస ఘటనలపైన సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెటిఆర్‌కు రక్షణ కవచం కావాలని, అందుకే ఆయనకు కమ్యూనిస్టులు గుర్తుకొస్తున్నారని విమర్శించారు. తాము ప్రజలకు మాత్రమే కవచంగా ఉంటామని కూనంనేని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న వరుస ఘటనల వెనకాల ఉన్నది ఒక శక్తినా?, లేదా ఒక వ్యక్తినా?, రాజకీయ పార్టీ నా? తేలాలని చెప్పారు. బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి త్వరలోనే ముఖ్యమంత్రి మారుతున్నారని చెబితే, మరోవైపు కెటిఆర్ సిఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్యలు ఉన్నాయని చెబుతున్నారని, ఈ రెండు వ్యాఖ్యల మధ్య సంబంధాలు ఉన్నాయన్నారు. వికారాబాద్ జిల్లాలో అధికారులపై దాడిని ఆయన ఖండించారు. వికారాబాద్ ఘటనకు సంబంధించిన రైతుల సమస్యను, దాడి జరిగిన కోణాన్ని వేర్వేరుగా చూడాలని సూచించారు. ఈ దాడి పేరుతో పేదల, రైతులపైన ఎటువంటి కేసులు నమోదు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులు పండించే పంట భూమి లేకుండా,జనవాసాలకు సంబంధం లేని దూరమైన ప్రాంతాల్లో, కాలుష్య నివారణ చర్యలు చేపట్టి ఫార్మాకంపెనీలను ఏర్పాటు చేయాలని కూనంనేని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కులగణన విషయంలో రెండు,మూడు అంశాలు అభ్యంతకరంగా ఉన్నాయని, ఆధార్ ఐచ్చికం అని పెట్టినప్పటికీ దరఖాస్తుదారులను ఒప్పించాలని సూచించారని, ఆస్తులు, ఆదాయం, అప్పులు లాంటి సమాచారం ఎందుకు అడుగుతున్నారని, ఇలాంటి ప్రశ్నల ద్వారా ప్రజల్లో భయందోళన కలుగుతోందని ఆయనన్నారు. కులగణనపై బిఆర్ఎస్ అర్థమై, అర్థం కానట్టుగా మాట్లాడితే ,బిజెపి మాత్రం అడ్డంగా మాట్లాడుతోందని మండిపడ్డారు. బిజెపిది ప్రమాదకరమైన బావజాలమని, ఆ పార్టీకి కులగణన వద్దని, కాని మతం కావాలని, ఇది దేశానికి ప్రమాదకరమని కూనంనేని అన్నారు. హైదరాబాద్ 144 సెక్షన విధించడం మంచిది కాదని, ఇటీవల విద్యార్థులపైన లాఠీచార్జ్ చేయడం మంచిది కాదని,పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.

### బిజెపి గెలిస్తే జమిలీ ఎన్నికలు: నారాయణ

మహారాష్ట్ర, జారండ్ శాసనసభ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే, ప్రధాని మోదీ జమిలి ఎన్నికలకు సిద్ధమవుతారని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని, అనార్థాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగించే రీతిలో మోదీ, అమిత్ షా రాజకీయాలు చేస్తున్నారని, వారు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరంగా మారారని దుయ్యబట్టారు. కులగణన మంచి కార్యక్రమమని, అనవసరమైన ప్రశ్నలతో దీనిని వివాదస్పదం చేసుకోద్దని నారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కులగణనలోని ప్రశ్నలు సరళతరంగా ఉండాలని,దీనికి సంబంధించి ఒక యాప్ ఏర్పాటు చేస్తే, అందులో ప్రజలు వారి వివరాలు పొందపరుస్తారన్నారు. ఆర్థిక, రాజకీయ, సమానత్వం కలిగేలా కులగణన ఉండాలని సూచించారు. కులాలు, మతాలపైన అభిమానం ఉండాలని, కానీ, కుల,మతతత్వం ఉండకూడదని చెప్పారు. వికారాబాద్ కలెక్టర్ దాడి చేయడం సరైంది కాదని, అదే సమయంలో రైతుల బాధను,వారి ఆవేదనను కూడా ప్రభుత్వం అర్థం చేసుకోవాలని సూచించారు. దాడి చేశారనే నెపంతో ఒక రాజకీయ పార్టీ ముద్ర వేసి చర్యలు తీసుకోవద్దన్నారు. సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఇంటికి ప్రధాని మోదీ వెళ్లడం, ఆయనను ప్రధాన న్యాయమూర్తి ఆహ్వానించడం రెండూ తప్పేనని, రాజకీయాల్లో ఇది దుష్ట సంప్రదాయమని, ఇటువంటివి న్యాయ వ్యవస్థకు కలంకం తీసుకొస్తాయని చెప్పారు.

### ఈనెల 14న రౌండ్ సమావేశం

మూసీ, హైడ్రా విషయంలో ఈనెల 14న మేథావులతో కలిసి రౌండ్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఇందులో అన్ని అంశాలను చర్చించి, సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాయనున్నట్టు కూనంనేని సాంబశివరావు తెలిపారు. పేదలకు ఎటువంటి న్యాయం జరగాలని, ఎలా స్పందించాలి అనే అంశంపైన కూడా ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు.

## 8 మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




హైదరాబాద్ః రాష్ట్రంలో ఎనిమిది వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి జిల్లా మద్నూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా జి.సౌజన్య, వైస్ చైర్ పర్సన్‌గా హెూన్నపవర్ పరమేశ్‌ను ప్రభుత్వం నియమించింది. హుజూరాబాద్ అగ్రికల్చర్ మా ర్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా గూడూరి రాజేశ్వరిని, వైస్ చైర్ పర్సన్‌గా నామ్‌పెల్లి తిరుపతిని నియమించారు. కమలాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా తోటమ్ ఝాన్సీ రాణిని, వైస్ చైర్ పర్సన్‌గా దేశిని ఐలయ్యను, జైనూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా కూడమేథ విశ్వనాథ రావు, వైస్ చైర్ పర్సన్ గా బానోత్ జాయివంత్‌ను, కొడకండ్ల మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా నల్ల అండాలు, వైస్ చైర్ పర్సన్ గా దేశగాని నాగరాజుని నియమించారు. అలాగే పాలకుర్తి మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా లావుడ్య మంజుల, వైస్ చైర్ పర్సన్‌గా ఏనుముల మల్లారెడ్డిని, హైదరాబాద్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా చెకోలేకర్ లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ గా కోట్ల శ్రీనివాస్‌ని నియమించారు. మెట్‌పల్లి మార్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూన గోవర్ధన్, వైస్ చైర్ పర్సన్‌గా తిప్పిరెడ్డి అంజి రెడ్డిని నియమించారు. దీంతో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 113 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066